# "తెలుగుభాష చిరంజీవి"

## ఆశను కల్పించిన ప్రపంచ తెలుగు రచయితల రెండవ మహాసభలు

కృష్ణాజిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖ, ఆంధ్ర ప్రదేశ్ హిందీ అకాడెమి, మైసూరులోని భారతీయ భాషా కేంద్రం, న్యూఢిల్లీలోని సాహిత్య అకాడెమి సౌజన్యంతో ప్రపంచ రచయితల రెండవ మహా సభలు ఆగస్ట్ 13, 14, 15 తేదిలలో విజయవాడలో వేలాది ప్రతినిధులు, తెలుగు భాషాభిమానులు, అతిథుల సమక్షంలో వైభవంగా జరిగాయి.



13న తేది ఉదయం క్షేత్రయ్య కళాక్షేత్ర ప్రాంగణంలో పద్మభూషణ్ డా॥ సి.నారాయణరెడ్డి "తెలుగుతల్లి విగ్రహం" ఆవిష్కరించడం తో సభలు ప్రారంభమయ్యాయి. ప్రారంభ సభ "వేటూరి సుందరరామమూర్తి సభా వేదిక"పై జరిగింది. ఈ సభల గౌరవాధ్యక్షులు మండలి బుద్ధప్రసాద్ అతిథులను వేదికపై ఆహ్వానిస్తూ "తెలుగుభాష కోసం ఇంతమంది తపన చెంది, భాషా పరిరక్షణ కోసం సైనికుల్లాగా కదలి రావడం ఆనందంగా" ఉందన్నారు. కార్యనిర్వాహక అధ్యక్షులు పద్మశ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ లక్ష్యప్రస్తావన చేస్తూ "రేపటి తరం కోసం రచయితలు దిశానిర్దేశం చేయాలని" కోరారు. జ్ఞానపీఠ పురస్కార గ్రహీత డా॥ సి.నారాయణరెడ్డి తమ ప్రారంభోపన్యాసంలో "క్రీ. పూ. 800ఏళ్ళ నాటికే తెలుగుభాష వున్నట్లు శాసనాలు, నాణాల వల్ల తెలుస్తోందని, "మాతృ భాషా తిరస్కారం- మతృదేశ తిరస్కారమే" అని గాంధీ చెప్పిన మాటలు మరువరాదనీ, ప్రాథమిక స్థాయి నుంచి పాఠశాలల్లో తెలుగు బోధించాలని అంటూ, "మన మతృభాష తెలుగు- మన రక్తఘోష తెలుగు" అని ముగించారు. ఈనాడు గ్రూప్ ఛైర్మన్ రామోజీరావు "తెలుగు వున్నమి" గ్రంథాన్ని ఆవిష్కరించారు. "సంస్కృతి, సంప్రదాయాల జీవన విధానం, కట్టుబాట్లకి భాష ప్రతిబింబమని, భాష సామాజికంగా, ఆర్థికంగా ఉపయోగపడాలని, పాలనా భాషగా తెలుగు వుండాలని, ఈ సభ నిర్దుష్ట కార్యాచరణ పథకాన్ని రూపొందించాని" రామోజీరావు తమ ప్రసంగంలో తెలియ చేసారు. "తెలుగు వెన్నెల" సావనీర్ ఆవిష్కరణ జరిగింది. శాంతా బయోటిక్స్ అధినేత, పద్మభూషణ్ కె.ఇ.వరప్రసాదరెడ్డి "దృశ్యమాధ్యమం వల్ల పుస్తక పఠనం తగ్గిందని, సెన్సేషన్ నుంచి పాజిటివ్ దృక్పథం వైపు మరల్చాలని" రచయితలను కోరారు. "తెలుగు అంటే ఆమని- నిరంతర సౌదామిని" అన్నారు.

కేంద్ర సాహిత్య అకాడెమి కార్యదర్శి అగ్రహారం కృష్ణమూర్తి "భాషే అన్నిటికంటే గొప్పదని, తెలుగుకు అంతర్జాతీయ కీర్తి వుందని, తెలుగులోని అభ్యుదయ వాదం ఇతర భాషలను ప్రభావితం చేసిందని" శ్లాఘించారు. ప్రసిద్ధ ఉర్దూకవి ఇక్బాల్ పురస్కార గ్రహీత షీన్‌కాఫ్ నిజాం "పొయిటిక్

వార్త : సెప్టెంబర్ 18న మచిలీపట్నంలో సాహితీమిత్రుల ఆధ్వర్యంలో 'ఇంటర్నెట్ పొయిట్రి' అనే అంశంపై సభ జరిగింది.

లాంగ్వేజ్ ఇజ్ ద ఇన్నర్ ల్యాంగ్వేజ్ ఆఫ్ ద పొయిట్" అంటూ ధర్మార్థ, కామమోక్షాలు లేని రచనలు చేయొద్దు" అని హితువు చెప్పారు. ప్రసిద్ధ రచయిత్రి మాలతీ చందూర్ స్వర్గీయ ముక్కామల నాగభూషణం గారి సి.డి.లను ఆవిష్కరించారు. తెలుగు కథా నిలయం స్థాపకులు కాళీపట్నం రామారావు "ప్రసార మాధ్యమాలు భాషా కాలుష్యాన్ని తగ్గించా"లన్నారు. ఆంధ్రజ్యోతి సంపాదకులు కె.శ్రీనివాస్ "తెలుగు నిఘంటువును ఆధునీకరించాల్సిన అవసరం ఉంద" న్నారు. కృష్ణాజిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డా.జి.వి.పూర్ణచంద్ ఆహ్వానించగా, అధ్యక్షులు గుత్తికొండ సుబ్బారావు "రెండవ ప్రపంచ సభలు అంతర్జాలంలో అను సంధానం జరిగి, తెలుగు విశ్వవ్యాప్త మవ్వాలన్న ఆకాంక్షతో నిర్వహిస్తున్నామని" చెప్పారు. వేదికపై పద్మశ్రీ తుర్లపాటి కుటుంబరావు, ఆకాశవాణి విజయవాడ కేంద్రం సంచాలకులు మంగళగిరి ఆదిత్య ప్రసాద్, శాసనమండలి సభ్యులు ఐలాపురం వెంకయ్య, జోర్డాన్ నుంచి విచ్చేసిన రమేష్, ఇమ్మడిశెట్టి రాంకుమార్ మొదలైన ప్రముఖులు ఆశీసులై వేదికకు, సభకు నిండుదనం చేకూర్చారు.



**మొదటి సదస్సు:** బెంజిసర్కిల్ వద్దవున్న ఎన్.వి.ఎన్.కళ్యాణమండపంలో 'సురవరం ప్రతాపరెడ్డి వేదిక'పై మొదటి సదస్సులో "తెలుగు ప్రజల చరిత్ర, సంస్కృతి, భాషా ప్రాచీనతలకు చెందిన పరావస్తు ఆధారాలు, చరిత్ర పరిశోధనలో ఎదుర్కొంటున్న సమస్యలు రేపటి సామాజిక అవసరాలు"పై జరిగింది. రాళ్ళబండి కవితాప్రసాద్ సమన్వయ కర్తగా వ్యవహరిస్తూ "తెలుగుభాష సమగ్ర చరిత్ర రచన జరగాలని" కోరారు. ప్రముఖ చరిత్ర పరిశోధకులు వకుళాభరణం రామకృష్ణ "ఉద్యమాల వెలుగులో స్థానిక చరిత్రలు రావాలని, కైఫీయత్తులు జాతి సమగ్రతకు తార్కాణాలని, నిర్ణీత వ్యవధికి కార్యచరణ ప్రణాళికలు తయారుచేయాలని" సూచించారు. పురావస్తు శాఖ డైరెక్టర్ బి.సుబ్రహ్మణ్యం, నిపుణులు డా॥ వి.వి.కృష్ణమూర్తి తమ సేవలను వివరించగా, సంచాలకులు పి.చెన్నారెడ్డి "తమ శాఖ చేసిన పరిశోధనలను పుస్తకరూపంలో తెచ్చి అందరికి ఉచితంగా అందించారు. చారిత్రక కట్టడాలను కాపాడుకోవడం అందరి బాధ్యత" అన్నారు. ఎ.బి.కె.ప్రసాద్ "మాండలీకాలు వృద్ధి చెందితేనే భాష పరిపుష్టి చెందుతుంద"న్నారు. ఆసక్తి కలవారు పరిపాలనలో ఉండాలని పొత్తూరి వెంకటేశ్వరరావు కోరగా, శాసన మండలి సభ్యులు నన్నపనేని రాజకుమారి "క్రింది స్థాయి నుంచి తెలుగు నేర్పాల్సిందేనని" అన్నారు.

**రెండవ సదస్సు:** మండలి కృష్ణా రావు వేదికపై "రాష్ట్రేతరుల తెలుగుభాషా సమస్యలు" అన్న అంశంపై రెండవ సదస్సు జరిగింది. డా॥ గౌరీశంకర్ సభా సమన్వయం చేసారు. ఒడిస్సా నుంచి ఆర్తి రఘు నాథశర్మ, పుష్పలతగార్లు "తెలుగు పుస్తకాలను అందించాలని, ఉపాధ్యాయ శిక్షణా కేంద్రాన్ని మళ్ళీ ప్రారంభించాలని" కోరారు. తమిళనాడుకు చెందిన సా.వె.రమేష్ "తమ ప్రాంతంలో అట్టడుగు జాతుల వారి వద్దవున్న అమూల్య భాషా సంపద, చరిత్ర, పామరుల రూపంలో ఉన్నవాటిని రికార్డు చేయిం చాలని" సూచించారు. బెల్లంకొండ నాగేశ్వరరావు, కె.నారాయణరెడ్డి, ఎం.ఎస్.రామస్వామిరెడ్డి, వై.రామకృష్ణలు "తెలుగు పాఠశాలలో తగ్గిపోతుందని" ఆందోళన వ్యక్తం చేసారు. అక్కడి తెలుగువారు మూడవస్థాయి పౌరులుగా మారిపోవడం బాధగా

వార్త : జూలై 30న మచిలీపట్నంలో 'సాహితీమిత్రులు' ఆధ్వర్యంలో 'దాశరథి'పై వెంకటేశ్వరరావు ప్రసంగం, స్వీయ కవితా పఠనం కార్యక్రమం జరిగాయి.

ఉంద"న్నారు. "ముగ్గురమ్మల మూలపుటమ్మకు అమ్మ తెలుగమ్మ" అని మర్చిపోరాదని, తెలుగును మొదటి భాషగా చేయటానికి ఒత్తిడి తేవాల"న్నారు. మహారాష్ట్రకు చెందిన అంబళ్ళ జనార్ధన్, ఆర్. కృష్ణమూర్తి సమీక్షల కోసం ప్రత్యేక పత్రికలు రావాలని, ఇక్కడి ప్రభుత్వం ఇతోధిక సాయం చేయాలని" కోరారు. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, భారతీయ భాషా కేంద్రం అధికారి జి.ప్రభాకర్ తెలుగుకు జరిగే అన్యాయాన్ని ఎదిరించాలని, తమ సంస్థలు చేసే సేవలు వినియోగించుకోవాలని" అన్నారు. అనంతరం వేగుంట మోహన ప్రసాద్ వేదికపై డా॥ కె.బి.లక్ష్మి ఆధ్వర్యంలో ప్రత్యేక కవి సమ్మేళనం జరిగింది.

**మూడవ సదస్సు:** 14వ తేది ఉదయం సాహితీ ప్రముఖులతో "సాహిత్యం-సాహిత్యానువాదాలు, ప్రచురణ రంగం"పై గుఱ్ఱం జాషువా వేదిక మీద మూడవ సదస్సు జరిగింది. ఆంధ్రజ్యోతి సంపాదకులు కె.శ్రీనివాస్ సమన్వయం చేస్తూ "నేడు పత్రికలే సాహిత్య వ్యాప్తికి బాగా కృషి చేస్తున్నాయని" అన్నారు. తెలుగు అకాడమి అధ్యక్షులు యాదగిరి 'తెలుగు నిఘంటువును డిజిటలైజ్ చేస్తున్నట్లు" చెప్పగా, డా.శిఖామణి "స్వతంత్ర ప్రతిపత్తి గల అనువాద వ్యవస్థ ఉండాలని" కోరారు. రచయిత, నటుడు గొల్లపూడి మారుతీరావు "ఇజాలు లేని నిజం చెప్పే రచనలు" చేయమన్నారు. ప్రముఖ విశ్లేషకులు కడియాల రామమోహనరాయ్ 'రచనలో జీవన వైవిధ్యం' రావాలనగా, విహారి 'రచయితలకు తగిన పారితోషికం ఇవ్వాలని' కోరారు. ఆకాశవాణి మాజీ సంచాలకులు ఆర్.అనంత పద్మనాభరావు "పత్రికలు తెలుగును నేర్పే శీర్షికలు నిర్వహించాల"న్నారు. రచయిత్రి డా॥ కె.బి.లక్ష్మి 'యువతకు, బాలలకు ప్రత్యేక సదస్సులు నిర్వహించమ'న్నారు. డా.రావి రంగారావు "సాహిత్యానికి మూల్యాంకనం వుండాలని, రచయితలు అంతర్జాలాన్ని వినియోగించు కోవాలని" సూచించారు. డా.బాబీవర్ధన్ 'భాషే శ్వాస' అన్నారు. హాస్యావధాని డా॥ శంకరనారాయణ హాస్యోక్తులతో సభారంజనం చేస్తూ, 'ప్రతినోట తెలుగు వినియోగించాలని, తెలుగే వెలుగని' గుర్తు చేసారు. డా.వెన్నా వల్లభరావు, డా.వి.కృష్ణకుమారి 'తెలుగు కోసం ప్రచారోద్యమం కావాల'న్నారు. డా.గుమ్మా సాంబశివరావు "సాహిత్య బోధన ఒక అంశంగా ఉండాలని, రచయితలకు పెన్షన్ ఇవ్వాలని" కోరారు. డా.రాపాక ఏకాంబరాచార్యులు 'పత్రికలు "కళా సాహిత్య విజ్ఞాన వేదిక' నిర్వహించాలని చెప్పారు. "సి.పి.బ్రౌన్ పేర పురస్కారం ఏర్పాటు చేయాలని, క్రిస్టియన్ సాహిత్యాన్ని గుర్తించాలని" డా.జయ కుమారరాజా చెప్పారు. డా.కస్తూరి మురళీకృష్ణ, జి.ఎస్.రామారావు మొదలగు ప్రముఖులు తమ అమూల్య సూచనలు చేసారు.

**నాలుగవ సదస్సు:** గిడుగు రామమూర్తి వేదికపై "మాతృభాషల మనుగడ మాండలీకాల వినియోగం, తెలుగు భాషోద్యమం" చర్చనీయాంశాలుగా మాధ్యాహ్నం నాలుగవ సదస్సు జరిగింది. సామల రమేష్‌బాబు అధ్యక్షత వహించగా, మాజీ కులపతి గంగిశెట్టి లక్ష్మీనారాయణ కీలక ప్రసంగం చేసారు. డా.ద్వా.నా.శాస్త్రి "పోటీ పరీక్షల్లో తెలుగు చదువుకొనేవారే అగ్రగాములుగా వున్నారని" తెలియజేసారు. డా.వెలమల సిమ్మన్న "ప్రామాణిక భాషరావాలని, నిఘంటు నిర్మాణంలో శాస్త్రీయ దృష్టి వుండాలని" సూచించారు. "ఆంధ్రప్రదేశ్ మాండలిక పదకోసం" త్వరలో రావాలని ఆశించారు. డా.బూగాటి వెంకటేశ్వర రావు 'రచయితలు స్వయం వ్యక్తిత్వాన్ని సాధించుకోవాల'న్నారు. వైవిధ్యాలు, వైరుధ్యాలు కారాదు' అన్నారు. డా॥ అనంతమూర్తి 'మేధ, అభ్యాసం, లక్ష్యంతో అన్ని సాధించవచ్చునని, సాంకేతికత స్థిర బిందువు కాజాలదని' చెప్పారు. డా.పాలపర్తి శ్యామలానంద ప్రసాద్, సత్యవాణి 'ఇతర భాషా పదాలను తప్పనిసరి పరిస్థితులలో స్వీకరించవచ్చు'న్నారు. డా.కొత్తపల్లి రవిబాబు 'డిగ్రీస్థాయి వరకు తెలుగులో బోధన ఉండాల'న్నారు. కాలువ మల్లయ్య 'భాషా సంస్కృతులను కాపాడుకోవాల'న్నారు. డా.సంగయ్య మాట్లాడుతూ 'అన్నమయ్య పదాలపై ఇంకా పరిశోధన చెయ్యాల'న్నారు. డా॥పి.వి. సుబ్బారావు 'తెలుగు మాధ్యమంలో చదివిన వారికి అత్యధిక సాంకేతిక పరిజ్ఞానం ఉండాలని' తెలియ జేసారు.

(మిగతాది 16వ పుటలో)

వార్త: సెప్టెంబర్ 18న హైదరాబాద్‌లో 'సామాజిక సమరసతా వేదిక, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్& కామర్స్' ఆధ్వర్యంలో 'బోయి భీమన్న సాహిత్య సమాలోచనం' కార్యక్రమం జరిగింది.

( 8వ పుట తరువాతది) **ఐదవ సదస్సు:** సాయంత్రం "కాశానాధుని నాగేశ్వరరావు వేదిక"పై "సాహిత్య పత్రికలు-రేపటి మనుగడ" అంశంపై ఐదవ సదస్సు నిర్వహించారు. వివిధ పత్రికా సంపాదకులను, టి.వి.ఛానెళ్ళ అధిపతులను బుద్ధప్రసాద్ వేదికపైకి ఆహ్వానించారు. ఆంధ్రప్రభ సంపాదకులు విజయబాబు మాట్లాడుతూ "మేథావులు, మహనీయులు మౌనం వీడాలని" కోరారు. ఎన్.టి.వి తరుపున కొమ్మినేని శ్రీనివాసరావు "అమృతమయమైన తెలుగును పిల్లలకు బోధించి, దక్కించుకోవాలని" ఉద్వేగభరిత ప్రసంగం చేసారు. చినుకు సంపాదకులు నండూరి రాజగోపాల్ 'ఉత్తమ విలువలతో ప్రబోధాత్మక రచనలు చేయమని' సూచించగా, భావవీణ సంపాదకులు కొల్లా కృష్ణారావు 'రచనలో సత్తా ఉంటే ఆదరణ ఎప్పుడూ ఉంటుంద'న్నారు. నది పత్రికా సంపాదకులు జలదంకి ప్రభాకర్ 'తాము ప్రబంధ సాహిత్యాన్ని ప్రోత్సహిస్తున్నామని' తెలిపారు. కావ్య సమీక్ష సంపాదకులు రాజేశ్వరరావు 'తమ పత్రిక కేవలం సమీక్షల కోసమేన'న్నారు. భావతరంగిణి సంపాదకులు భవిష్య 'సాహిత్య పత్రికలకు ప్రజలు, ప్రభుత్వం అండగా నిలవాలని' కోరారు. ఉప్పులూరి మల్లిఖార్జునశర్మ 'నేటి సమాజాన్ని కొన్ని శతాబ్దాల క్రితమే ఊహించి శేషప్ప శతకం రాసాడని, చిన్నపిల్లలకు శతక పద్యాలు నేర్పించాలని' సూచించారు.

నాటి చివరి సభ 'కొమర్రాజు లక్ష్మణరావు' వేదికపై "సాహిత్య సంస్థల ప్రతినిధుల సమావేశం" జరిగింది. ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు బి.హనుమారెడ్డి 'ప్రభుత్వానికి, ప్రజలకు సాహిత్య సంస్థలు వారధులు' అని తెలిపారు. గజల్ శ్రీనివాస్ గజళ్ళు పాడి భాషోత్సాహం కల్పించారు. ప॥గో॥ జిల్లాకు చెందిన నున్న అంజారావు, కృష్ణాజిల్లాకు చెందిన కోకా విమల కుమారి తమ కార్యక్రమాలను వివరించారు. తెలుగు రథం సంపాదకులు కొంపెల్ల శర్మ సంస్థలలో సభ్యత్వం ముఖ్యం కాదని, సభ్యతాపూర్వక కార్యక్రమాలు ముఖ్యమని, అర్హతకే సత్కారాలు చేయాలని విలువైన సూచనలు చేశారు. దివికుమార్, జానీలు 'విశాల దృక్పథం ఉండాలని, తెలుగులోనే సంతకాలు చేయాలని' తెలిపారు. అనంతరం డా॥ రెజినా అధ్వర్యంలో "ప్రతినిధుల కవిసమ్మేళనం" వేడుకగా జరిగింది.

15 తేది సోమవారం 65వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జాతీయపతాకను బుద్ధప్రసాద్ ఆవిష్కరించి, జాతీయోద్యమ స్ఫూర్తిని "గరిమెళ్ళ సత్యనారాయణ వేదిక"పై వివరించారు. "సమాజాన్ని సమైక్య పరచాలని, సాహిత్య వ్యాప్తికి అకాడమిలు అవసరమని, భాషా సంస్కృతులను పరిరక్షించుకోవాలని" కోరారు. 'విశ్వశ్రేయస్సే అందరి ధ్యేయం' అన్నారు. ప్రముఖ హిందీ రచయిత్రి ప్రతిభారావు, బెంగాలీ రచయిత ఇంద్ర నాథ్‌చౌదరి, సంస్కృత ఆచార్యులు ఉషాచౌదరిలు తమ ప్రసంగాలలో మాతృభాష ఔన్నత్యాన్ని వివరించారు. లక్ష్మీప్రసాద్ "ప్రపంచ చరిత్రను ప్రభావితం చేసిన అయిదుగురిలో ముగ్గురు- శ్రీకృష్ణుడు, బుద్ధుడు, మహాత్మగాంధీ భారతీయులవటం గర్వకారణం" అన్నారు.

**అరవ సదస్సు:** సి.పి.బ్రౌన్ వేదికపై "కంప్యూటర్, ఎలక్ట్రానిక్ పరికరాలతో తెలుగుభాష, ఫాంట్‌లు, ఉపకరణాలు, లిపి, వికాసం, ఆధునిక అవసరాలు"పై అరవ సదస్సు సిలికానాంధ్రకు చెందిన కూచిభొట్ల ఆనంద్ అధ్వర్యంలో జరిగింది. "రమణీయ" అనే ఉచిత ఫాంట్‌ను యార్లగడ్డ ఆవిష్కరించారు. అంతర్జాలం ప్రభావం నేడు అధికంగా ఉందని, తెలుగును దానికి అనుసంధానం చేసి అంతర్జాతీయ హోదా సాధించాలని, తెలుగు విశ్వభాషగా, చిరంజీవిగా వర్ధిల్లుతుందని" హర్షధ్వానాల మధ్య ఆనంద్ ప్రకటించారు. అమరనాథ్‌రెడ్డి, మైనేని కేశవ దుర్గాప్రసాద్‌లు "ఆధునిక సాంకేతికతతో తెలుగు పురోగమిస్తుందని" ఆశాభావం వ్యక్తంచేసారు. వీవెన్ దృశ్యమాధ్యమంలో మంచి ప్రసంగం చేసారు. వెంకటరాం 'ఈ' పుస్తకాలపై వివరించగా, కంప్యూటర్ లింగ్విస్ట్‌కు జీవితాన్ని అంకితం చేసి పని చేసిన ఆచార్య గారపాటి ఉమామహేశ్వరరావు స్ఫూర్తిదాయక ప్రసంగం చేసారు. తెలుగు పద జనకం, పదసత్వ నిరూపణం, పద విభాగనిధి, బాలవ్యాకరణానికి అధివ్యాకరణం తయారు చేశామని తెలిపారు. వారి ప్రసంగానికి

**వార్త:** జూలై 24న విజయవాడలో 'ఎక్స్‌రే' సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ 12వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

పులకించిన ప్రతినిధులు గౌరవ పురస్సరంగా లేచి నిలబడి హర్షధ్వానాలు చేసారు. శలాక రఘునాధశర్మ 'అమ్మ' అనే మాటలో సర్వవాఙ్మయం ఉందన్నారు. లగడపాటి రాజగోపాల్ "భారతీయత బంధం– తెలుగు అనుబంధం" అని కవితాత్మకంగా ప్రసంగించారు. కిరణ్ 'మహావిజ్ఞాన సర్వస్వానికి అందరు కలిసి పనిచేయాలన్నారు. లిపి రూపశిల్పి శివరావు 'ఏ అక్షరాన్ని తీసి వెయ్యరాదని, సుందరమైన అక్షరాలు అవసర'మన్నారు. మునిరత్నంనాయుడు 'తెలుగు కంప్యూటర్లు రావాల'న్నారు. ఈ సదస్సు అర్థవంతమైన, ప్రయోజనకరమైన, భవిషత్త్ తరాలకు అవసరమైన సదస్సు అని గబ్బిట దుర్గాప్రసాద్ తమ స్పందన తెలియజేయగా, కరతాళధ్వనులతో అందరరా ఆమోదించారు.



**ముగింపుసభ:** ముగింపు సభకు ముందు జరిగిన సదస్సులో స్టూడియో ఎన్ తరుపున సతీష్‌చంద్ర, సినీ విశ్లేషకులు పైడిపాల మాట్లాడారు.

ముగింపు సభలో బుద్ధప్రసాద్ తీర్మానాలు చదివి, అందరిచేత ఆమోదింపజేసారు. తెలుగులోనే మాట్లాడాలి, వచ్చే నందన నామ సంవత్సరాన్ని "తెలుగుభాషా సంవత్సరం"గా ప్రకటించాలి. తెలుగును పాలనా భాష చెయ్యాలి. అకాడమీని అధికార భాషా సంఘాలను పునరుద్ధరించాలన్నారు. లోక్‌సత్తా నాయకులు జయప్రకాష్ నారాయణ 'సజీవ భాషా ప్రయోగం అవసరం' అనగా, కె.రామచంద్రమూర్తి 'తెలుగు, ఆంగ్లం, అంతర్జాలం మూడు అవసరమే' నన్నారు.

విజయబాబు, తుర్లపాటి తగిన సూచనలు చేయగా, యలమంచిలి శివాజీ, విజయకుమార్ 'సార్వజనీన రచనలు చేయమని' కోరారు. చిగురుపాటి వరప్రసాద్ 'ఈ సభలు జయప్రదం అవటం హర్షదాయకం' అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రధాన న్యాయమూర్తి గ్రంధి భవానీప్రసాద్ ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ 'ఇక్కడి స్పందన ప్రపంచాన్ని కదిలిస్తుందని' ఆశాభావం ప్రకటించారు.

మూడురోజుల పాటు తెలుగుభాషా యజ్ఞంలా, తెలుగింటి పెళ్ళి వేడు కలా సభలు దిగ్విజయవంతమయ్యాయి. ఇతర దేశాల నుంచి ప్రతినిధులు రాకపోవటం నిరాశ కలిగించింది. నిబద్ధత, సమయపాలన, విన్మతమైన ఏర్పాట్లు, విందు భోజనం అందర్నీ ఆకర్షించాయి. గుత్తికొండ సుబ్బారావు, డా|| జి.వి.పూర్ణచంద్, మండలి బుద్ధప్రసాద్, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌లు సభలను ఆశావహంగా నిర్వహించి ప్రశంసలు అందుకున్నారు.

తెలుగుభాష చిరంజీవి అవుతుందని, అంతర్జాతీయంగా అభివృద్ధి చెంది, విశ్వభాషగా వర్ధిల్లి చిరంజీవి అవుతుంది అన్న ఆశాభావం ఈ సభలు కలిగించి, సంతృప్తినిచ్చాయి. సాయంవేళల తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో 3రోజులు సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. విశ్వనాథ సత్యనారాయణ గృహంలో వారి స్మృతి చిహ్నాలు, పుస్తక ప్రదర్శన, నాణాల ప్రదర్శన ప్రత్యేకంగా ఆకట్టుకొన్నాయి.

**– గబ్బిట దుర్గాప్రసాద్**

---

**వార్త:** జూలై 24న హైదరాబాద్‌లో 'జివిఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్, తంగిరాల మెమోరియల్ ట్రస్ట్' అధ్వర్యంలో తంగిరాల కృష్ణప్రసాద్ రంగస్థల పురస్కారం డా|| శోభానాయుడుకు ప్రదానం చేసారు.